జనసంద్రమైన నారాయణఖేడ్

మంత్రి హరీశ్‌రావు రోడ్‌షో సక్సెస్

నారాయణఖేడ్, నవంబర్ 24 : నారాయణఖేడ్ పట్టణం శుక్రవారం జనసంద్రమైంది. పట్టణంలోని ఏ రహదారి చూసినా గులాబీ సైనికులతో కిటకిటలాడింది. ఎన్నికల ప్రచారంలో భాగంగా నిర్వహించిన మంత్రి హరీశ్‌రావు రోడ్‌షోకు నియోజకవర్గంలోని నలుమూలల నుంచి కనీవిని ఎరుగని రీతిలో వేలాదిగా ప్రజలు తరలిరావడంతో ఇసుకేస్తే రాలనంత జనంతో రోడ్‌షో కిక్కిరిసిపోయింది. పట్టణంలోని రహమాన్ ఫంక్షన్‌హాల్ నుంచి హరీశ్‌రావు ర్యాలీగా రాజీవ్‌చౌక్‌కు బయలుదేరగా ప్రజలు ఉత్సాహంతో నృత్యాలు చేస్తూ, జెండాలను ఊపుతూ కదం తొక్కారు. మంత్రి ప్రజలకు అభివాదం చేస్తూ ర్యాలీలో ముందుకు సాగారు. రాజీవ్‌చౌక్ వద్ద ప్రజలనుద్దేశించి హరీశ్‌రావు ప్రసగించగా చౌరస్తాలోని రహదారులన్నీ జనంతో నిండిపోయాయి. రాజీవ్‌చౌక్ వద్ద ఉన్న భవనాలపై నుంచి జనం మంత్రి ప్రసంగాన్ని తిలకించడం కనిపించింది. రోడ్‌షోకు వచ్చిన జనాన్ని చూడగానే బీఆర్ఎస్ అభ్యర్థి భూపాల్‌రెడ్డి 50 వేల మెజార్టీతో గెలిచిపోయారనే విషయం అర్థమవుతుందని మంత్రి హరీశ్‌రావు అన్నప్పుడు ప్రజలు పెద్ద ఎత్తున కేరింతలు కొట్టారు. నారాయణఖేడ్ నియోజకవర్గంలో చేసిన అభివృద్ధి పనులను మంత్రి ఒక్కొక్కటిగా చెప్తుంటే జనం మంత్రితో గొంతు కలిపారు. మంత్రి మాట్లాడుతూ రేవంత్‌రెడ్డిని ఉద్దేశించి మూడు గంటల కరెంటోడు వచ్చినప్పుడు వచ్చిన జనం కంటే రెండు రెట్లు జనం వచ్చారని మంత్రి అనడంతో ప్రజలు ఒక్కసారిగా చప్పట్లు, కేరింతలతో ఆనందం వ్యక్తం చేశారు. మంత్రి రోడ్‌షోకు అంచనాకు మించి జనం రావడం బీఆర్ఎస్ శ్రేణుల్లో నూతనోత్సాహం నింపింది.

ప్రజలను ఉద్దేశించి ప్రసంగిస్తున్న మంత్రి హరీశ్‌రావు

గుమ్మడిదల : అనంతారంలో బీఆర్ఎస్ నాయకుల ప్రచారం

రామచంద్రాపురం : ఆర్సీపురం శ్రీనివాస్‌నగర్‌లో ఓటు అభ్యర్థిస్తున్న కార్పొరేటర్ పుష్పానగేశ్

రామచంద్రాపురం : భారతీనగర్ ఎల్ఐజీలో ఓటు అభ్యర్థిస్తున్న కార్పొరేటర్ సింధూఆదర్శ్‌రెడ్డి

గూడెం మహిపాల్‌రెడ్డికే మా మద్దతు

- గూడెం మహిపాల్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలి
- మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి

అమీన్‌పూర్, నవంబర్ 24: బీఆర్ఎస్ పటాన్‌చెరు నియోజకవర్గం అభ్యర్థి, స్థానిక ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డికి మద్దతుగా అమీన్‌పూర్ మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి, బీఆర్ఎస్ యువ నాయకుడు తుమ్మల రుశ్వంత్‌రెడ్డి మున్సిపల్‌లోని 19వ వార్డు లింగమయ్య కాలనీలో ఇంటింటికీ ప్రచారం నిర్వహించారు. ఈ అసెంబ్లీ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేసి గూడెం మహిపాల్‌రెడ్డి విజయానికి సంపూర్ణ సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు. 10సంవత్సరాలలో అమీన్‌పూర్‌లో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను ఆయన గడప గడపకూ వివరించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు తుమ్మల ప్రభాకర్‌రెడ్డి, సత్యనారాయణగౌడ్, బిజిలి శ్రీరాములు, యూత్ ప్రెసిడెంట్ పెద్దింటి దీపక్‌రెడ్డి, యూత్ సభ్యులు నిఖిల్‌రెడ్డి, సుశాంత్‌రెడ్డి, బోయిని సందీప్, యూత్ నాయకులు పాల్గొన్నారు.

అమీన్‌పూర్ : కారు గుర్తుకు ఓటు వేయాలని కోరుతున్న మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి

మరోసారి ఆశీర్వదించండి

అందోల్ : మసాన్‌పల్లిలో ఎమ్మెల్యేకు మద్దుతు తెలిపిన యువకులు

అందోల్, నవంబర్ 24: కాంగ్రెస్‌కు ఓటు వేస్తే కొరి కష్టాలు కొని తెచ్చుకున్నట్టే అని అందోల్ ఎమ్మెల్యే అభ్యర్థి క్రాంతికిరణ్ అన్నారు. గురువారం మండలంలోని పల్వట్ల, ఖాదిరాబాద్, సాయిపేట, మర్వేల్లి, బీజీలీపూర్, కేరూర్ గ్రామల్లో రోడ్‌షో నిర్వహించారు. ఈ సందర్భగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం కేవలం పది సంవత్సరాల్లో చేసిన అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని ఓటు వేయాలన్నారు. రాష్ట్రంలో ముచ్చటగా మడోసారి కేసీఆర్‌కు గెలిపించుకొని అభివృద్ధికి బాటాలు వేయాలన్నారు. ఎన్నికల సమయంలోనే ప్రజలు గుర్తుకు వస్తున్న కాంగ్రెస్‌కు తగిన గుణపాఠం చెప్పాలన్నారు.

కార్యక్రమంలో ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ మఠం భిక్షపతి, మాజీ జడ్పీ చైర్మన్ బలయ్య, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు పాల్గొన్నారు.

వట్‌పల్లి : ప్రచారంలో భాగంగా వ్యాపారుల ఓటు వేయాలని అభ్యర్థిస్తున్న కవీ, ఎమ్మెల్సీ గొరటి వెంకన్న

వేంకటేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

గుమ్మడిదల, నవంబర్ 24 : కార్తికమాసం దాద్వశి సందర్భంగా సాలగ్రామ పూజలను వేదపండితులు నిర్వహించారు. శుక్రవారం గుమ్మడిదలలో ప్రసిద్ధి చెందిన శ్రీదేవీభూదేవి సమేత కల్యాణవేంకటేశ్వరస్వామి ఆలయంలో ఆలయ వంశపారంపర్యకులు నర్సింహాచార్యులు, కేవీ. రంగనాథచార్యుల ఆధ్వర్యంలో శ్రీవారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భక్తులు సామూహిక కుంకుమార్చన చేశారు. వేదపండితులు సాలగ్రామ పూజలను నిర్వహించి తీర్థప్రసాద వితరణ చేశారు.

గుమ్మడిదల కల్యాణవేంకటేశ్వరస్వామి ఆలయంలో సామూహికంగా కుంకుమార్చన చేస్తున్న భక్తులు

మొక్కలు నాటిన సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు

జిన్నారం, నవంబర్ 24: గడ్డపోతారం పంచాయతీ అల్లీనగర్ గ్రామంలోని బృహత్ పల్లెప్రకృతి వనంలో డిలైట్ సాఫ్ట్‌వేర్ సంస్థ ఉద్యోగులు శుక్రవారం మొక్కలు నాటారు. ఒకే రోజు వెయ్యి మొక్కలు నాటారు. కార్యక్రమంలో సుమారు ఎనిమిది మంది ఉద్యోగులు పాల్గొన్నారు. సర్పంచ్ ప్రకాశంచారి, ఉపసర్పంచ్ మమతపెంటేశ్, వార్డు సభ్యులు వీరేశంగౌడ్, పాల్గొన్నారు. బృహత్ పల్లె ప్రకృతి వనంలో పలు రకాల మొక్కలు నాటారు.

ఎంపీని కలిసిన బీఆర్ఎస్ నాయకులు

గుమ్మడిదల, నవంబర్ 24 : దుబ్బాక నియోజకవర్గం బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, మెదక్ ఎంపీ కొత్తప్రభాకర్‌రెడ్డిని గుమ్మడిదల మండల బీఆర్ఎస్ నాయకులు కలిసి బాగోగులు తెలుసుకున్నారు. ఇటీవల దుబ్బాక నియోజకవర్గంలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహిస్తున్న సమయంలో ఓ దుండగుడు కత్తితో పోడిచిన విషయం తెలిసిందే. గుమ్మడిదల బీఆర్ఎస్ సీనియర్ నాయకులు సద్దివిజయభాస్కర్‌రెడ్డి, బొంతపల్లి ఉపసర్పంచ్ సంజీవరెడ్డి, బీఆర్ఎస్ నాయకులు అమ్మన్నగారి శేఖర్, నరహరి ఆయనను పరామర్శించారు. దుబ్బాక నియోజకవర్గంలో బీఆర్ఎస్ విజయం ఖాయమన్నారు.

దుబ్బాకలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కొత్తప్రభాకర్‌రెడ్డిని కలిసి గుమ్మడిదల బీఆర్ఎస్ నాయకులు

ప్రచారంపై బీఆర్ఎస్ నాయకుల సమావేశం

జిన్నారం, నవంబర్ 24: నేడు మండలంలో పలు గ్రామాల్లో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించనున్న నేపథ్యంలో బీఆర్ఎస్ నాయకులు శుక్రవారం ఎన్ఆర్ఎస్ గార్డెన్‌లో సమావేశం నిర్వహించారు. దువ్వగుంట, కొడకంచి, మాదారం, మంత్రికుంట, కొర్లకుంట, నల్తూర్, లక్ష్మీపతిగూడెం, చౌదరిగూడెం, వావిలాల, గడ్డపోతారం, అల్లీనగర్, కిష్టాయపల్లి, దాచారం, ఖాజీపల్లి, జీఎంఆర్ కాలనీలో ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి ప్రచారం నిర్వహిస్తారని స్థానిక ప్రజాప్రతినిధులు తెలిపారు. ఏర్పాట్లపై జడ్పీవైస్ చైర్మన్ ప్రభాకర్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు వెంకటేశంగౌడ్, పార్టీ మండలాధ్యక్షుడు రాజేశ్, ముఖ్యనాయకులు దిశానిర్దేశం చేశారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచ్‌లు, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సమావేశమైన బీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు